# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## జనరల్ సైన్సు - పేపర్ - 2
## (జీవశాస్త్రం)
(తెలుగు మీడియం)

పార్టు - ఎ & బి

తరగతి : 8వ ] (గరిష్ఠ మార్కులు : 40) [సమయం : 2.45 ని॥

సూచనలు : 1) 2 గం. 45 నిమిషాలలో 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదివి అర్థం చేసుకోవడానికి, ఉద్దేశించడమైనది.
2) ప్రశ్నాపత్రంలో I, II, III అనే మూడు విభాగాలున్నాయి.
3) అన్ని ప్రశ్నలకు తప్పనిసరిగా సమాధానాలు రాయాలి.
4) III వ విభాగంలో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 30 ] పార్టు - ఎ

### సెక్షన్ - I (4 X 1 = 4)

సూచనలు :- 1) ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2) ప్రతి ప్రశ్నకు 1 మార్కు.

1. ఈ క్రింది జీవులలో ఏకకణజీవులేవో, బహుకణజీవులేవో వేరు చేసి వ్రాయండి.
(అమీబా, చేప, వానపాము, బాక్టీరియా, ఒంటె, పేరామీషియం, పాము, మానవుడు)
2. రజని పాలలో మజ్జిగను తెచ్చి తోడు వేసింది. కాని అది పెరుగుగా మారలేదు. కారణం ఏమై ఉంటుందో ఊహించి రాయండి.
3. జంతువులలో క్లోనింగ్ పద్ధతి గురించి తెలుసుకోవడానికి మీ జీవశాస్త్ర ఉపాధ్యాయుడిని ఏ యే ప్రశ్నలు అడుగుతావో వ్రాయండి.
4. జీవవైవిధ్యాన్ని కాపాడటానికి నీవు ఎలాంటి చర్యలు చేపడతావు?

### సెక్షన్ - II (5 X 2 = 10)

సూచనలు :- 1) ఈ క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

5. అడవులు నరికివేయడం వలన అనేక అనర్థాలు కలుగుతున్నాయి. ఇందుకు మనరాష్ట్ర ప్రభుత్వం "వనం-మనం" అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని కొరకు నాలుగు నినాదాలు రాయండి.

[ Turn Over...

6. 



చిత్రంలో గుర్తించిన కణంలోని భాగం పేరేమి ? దాని విధులను తెల్పండి ?

7. పోలియో వ్యాధి బారినపడకుండా వ్యాక్సిన్‌ను చుక్కల రూపంలో వేస్తున్నారు కదా ! టీకాలు గురించి సమాచారం తెలుసుకోవడానికి డాక్టర్‌ను నీవు ఎలాంటి ప్రశ్నలు వేస్తావు?

8. మీ పాఠశాల ప్రయోగశాలలో ఈ క్రింది స్లైడ్‌లను సూక్ష్మదర్శినిలో పరిశీలించారు కదా ! వాటి ఆధారంగా ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.



ప్రశ్నలు :-

ఎ) పై చిత్రంలోని జీవి పేరేమి ?

బి) అది జరుపుకునే ప్రత్యుత్పత్తి విధానాన్ని ఏమంటారు ?

9. మధు జంతువులకు సంబంధించిన క్రింది సమాచారాన్ని సేకరించి పట్టిక నింపాడు. పట్టిక ఆధారంగా అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

| జంతువు పేరు | చెవులు బయటకు కనిపిస్తున్నాయా | చర్మంపై వెంట్రుకలు/ రెక్కలపై ఈకలు ఉన్నాయి |
|---|---|---|
| కప్ప | లేదు | వెంట్రుకలు లేవు |
| దున్న | అవును | వెంట్రుకలు ఉన్నాయి |
| ఎలుక | అవును | వెంట్రుకలు ఉన్నాయి |
| కోడి | లేదు | ఈకలు ఉన్నాయి |

ప్రశ్నలు :-

ఎ) కప్ప , బల్లి గుడ్లు పెడతాయని ఎలా చెప్పగలవు?

బి) చెవులు బయటకు కనిపించి చర్మం పై వెంట్రుకలు ఉన్న జంతువులలో సంతానోత్పత్తి ఎలా జరుగుతుంది?

[ Contd...3

## సెక్షన్ - III (4 X 4 = 16)

సూచనలు :- 1) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2) ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

3) అంతర్గత చాయిస్ కలదు.

10. ఎ) ఎక్కువగా టీకాలు చిన్నపిల్లలకు వేస్తుంటాం. అవి శరీరంలో ఏ విధంగా పని చేస్తాయో వివరించండి ?

(లేదా)

బి) మానవునిలో జరిగే ప్రత్యుత్పత్తికి, అమీబాలో జరిగే ప్రత్యుత్పత్తికి మధ్యగల తేడాలను రాయండి.

11. ఎ) ఈ కణాలను పరిశీలించడానికి మీ తరగతి గదిలో చేసిన ప్రయోగ విధానాన్ని వ్రాయండి.



(లేదా)

బి) పాలు పెరుగుగా మారుటలో లాక్టోబాసిల్లస్ ప్రధాన పాత్ర వహిస్తుంది కదా! ఈ ప్రయోగాన్ని తరగతి గదిలో ఎలా చేసావో రాయండి.

12. (ఎ) క్రింది పట్టిక చదవండి.

| మొక్కలలో వచ్చే వ్యాధి పేరు | వ్యాధి కారకం | వ్యాపించే పద్ధతి |
|---|---|---|
| సిట్రస్ కాంకర్ | బ్యాక్టీరియా | గాలి |
| చెరకు-ఎరకుళ్ళు | శిలీంధ్రం | గాలి, విత్తనాలు |
| వేరుశెనగ-టిక్కా | శిలీంధ్రం | గాలి, విత్తనాలు |
| పొగాకు-మొజాయిక్ | వైరస్ | కీటకాలు |
| వరి-కాటుక | శిలీంధ్రం | గాలి |

1. గాలిద్వారా ఏఏ వ్యాధులు వ్యాపిస్తాయి?
2. శిలీంధ్రాల వల్ల వచ్చే వ్యాధులు ఏవి?
3. వైరస్‌వల్ల వచ్చే వ్యాధులను అరికట్టే మార్గాలేవి?
4. మొక్కల్లో వ్యాధులు రాకుండా వుండాలంటే ఏం చేయాలి?

[ Turn Over...

(లేదా)

బి) క్రింది గ్రాఫ్‌ను చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

| వయస్సు (సంవత్సరాలలో) | పూర్తి ఎత్తు పెరుగుదల శాతం (అబ్బాయిలలో) | పూర్తి ఎత్తు పెరుగుదల శాతం (అమ్మాయిలలో) | |
|---|---|---|---|
| 8 | 72 | 77 |  |
| 9 | 75 | 81 | |
| 10 | 78 | 84 | |
| 11 | 81 | 88 | |
| 12 | 84 | 91 | |
| 13 | 88 | 95 | |
| 14 | 92 | 98 | |
| 15 | 95 | 99 | |
| 16 | 98 | 99.5 | |
| 17 | 99 | 100 | |
| 18 | 100 | 100 | |

1) పెరుగుదల ఎక్కడ ఆగిపోతుంది?

2) బాలికలలో పెరుగుదల అధికంగా ఉండే దశ ఏది?

3) బాలికలలో ఏ వయసులో పెరుగుదల ఆగిపోతుంది?

4) బాలబాలికలలో ఎవరిలో పెరుగుదల వేగంగా జరుగుతుంది?

13. ఎ) వృక్ష కణం పటాన్ని గీచి, భాగాలను గుర్తించండి. కణకవచం లేకపోతే ఏమవుతుందో తెల్పండి ?

(లేదా)

బి) చిత్రాన్ని పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.




ప్రశ్నలు :-

ఎ) ఇది ఏ వ్యవస్థకు చెందినది ?

బి) A, B, C భాగాల పేర్లను రాయండి.

సి) అండం ఏ భాగం నుంచి విడుదలవుతుంది

డి) విడుదలయిన అండాలు దేనిలోకి ప్రవేశిస్తాయి.